
# బండ లేమూర్ - పోర్లగడ్డ రోడ్డు తాత్కాలిక రిపేర్


**ఆర్టీసీ బస్సు పునః ప్రారంభం మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ**

**మంచాల, సెప్టెంబర్ 13 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఇటీవల కురిసిన వర్షాలకు బండ లేమూర్ పొర్లగడ్డ రోడ్డుపై గుంతలు, వర్రేలు పడి రాకపోకలకు ఆటంకం ఏర్పడి ఆర్టీసీ బస్సు కూడా ఆగిపోయిందని అన్నారు. ఇట్టి విషయం స్థానిక ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈమేరకు ఆయన స్పందిస్తూ రోడ్డు రిపేర్ కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. నిధులు మంజూరు అయ్యేవరకు వాహనాలు వచ్చిపోయెటట్లు తాత్కాలిక రిపేర్ చేయాలని కాంట్రాక్టర్ కు చెప్పడంతో రెండు రోజులు రోడ్డుపై గుంతలు పూడ్చడం జరిగింది. నిధులు మంజూరు అయిన తరువాత రోడ్డును పూర్తి గా రిపేర్ చేయిస్తామని అధికారులు చెప్పారని తెలిపారు. రోడ్డు తాత్కాలికంగా రిపేర్ చేయడం జరిగిందని, శుక్రవారం నుండి ఆర్టీసీ బస్సు పునఃప్రారంభం అయ్యిందని తెలిపారు. ఈ రోడ్డు యాదాద్రి, నల్లగొండ,రంగారెడ్డి జిల్లాల అనేక గ్రామాలకు, గిరిజన తండాల్లోని ప్రజలకు ప్రయాణ సౌకర్యం బాగుందని తెలిపారు. కానీ రోడ్డు గుట్టల ప్రాంతాల్లో నుండి ఉండడంతో తరుచూ వర్షాలకు దెబ్బతిని రాకపోకలకు ఆటంకం ఏర్పడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ రోడ్డుకు అధిక శాతం నిధులు కేటాయించి బిటి, సీసీ రోడ్డు వేయించాలని మాజీ సర్పంచ్ పోచమని కృష్ణ కోరారు.

# గణపయ్యకు ఘనంగా పూజలు.





**తూర్క యంజాల్,సెప్టెంబర్ 13( శాసనసభ )** ఏకదంతుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయని తుర్కయంజాల్ మున్సిపాలిటీ 15వార్డు కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మునగనూరు ఒకటో వార్డు పరిధిలో నెలకొల్పిన గణనాధుని మండపాల వద్ద నిర్వాహకులతో కలిసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మునగనూరు ప్రజలకు ఏకదంతుని ఆశీస్సులు ఉండాలని , ప్రజల విఘ్నాలు తొలగి సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని విగ్నేశ్వరుని కోరుకున్నట్లు పేర్కొన్నారు.




చింతపల్లి మండల కేంద్రంలో యంగ్ అండ్ డైనమిక్ అసోసియేషన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని సేవలో లింగంపల్లి వెంకటయ్య, లింగంపల్లి సత్యనారాయణ కుటుంబ సభ్యులు. గణనాథునికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు, ఉత్సవ కమిటీ మెంబర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి, సెప్టెంబర్ 13 శాసనసభ న్యూస్ ప్రతినిధి**

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన దేవరకొండ ఆర్టిసి బస్సు

**లిఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి**




**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 13 శాసనసభ న్యూస్** జడ్చర్ల- కోదాడ ప్రధాన రహదారిపై పీఏ పల్లి మండలం చిలకమర్రి నీలం నగర్ సమీపంలో ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్, గుడిపల్లి, ఎస్సై నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బొరుగు ధనయ్య 59, దేవరోని తండాకు చెందిన ఇస్లావత్ పారు 55 ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని ఈ సంఘటన జరిగింది. ఇద్దరికి తీవ్ర రక్తస్రావం అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభం

**ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**కొండమల్లేపల్లి,సెప్టెంబర్ 13 శాసనసభ న్యూస్** కొండమల్లేపల్లి మండలం దేవత్ పల్లి వద్ద శ్రీ రేణుక ఎల్లమ్మ రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభోత్సవం చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మండల నాయకులు ఎమ్మెల్యేతో మాట్లాదారు. హైదరాబాద్ హైవే రోడ్ నుంచి దేవత్ పల్లి గ్రామానికి రోడ్డు కాంట్రాక్టు విషయంలో మాట్లాడడం జరిగింది. వెంటనే స్పందించిన రాజగోపాల్ రెడ్డి రెండు నెలలు కంప్లీట్ చేయిస్తామని చెప్పారు.దేవత్ పల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు.

## కొండమల్లేపల్లి, బిసి కాలనీ హనుమాన్ ఆలయంలో అన్నదాన కార్యక్రమం





**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 13 శాసనసభ న్యూస్** కొండమల్లేపల్లి పట్టణంలో ని పట్టణ స్థానిక బీసీ కాలనీ హనుమాన్ దేవాలయంలో మహా గణనాథుని వద్ద శుక్రవారం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదాత గుమ్మడవెల్లి జనార్ధన్ కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కొండమల్లేపల్లి మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, శ్రీను, శేఖర్, ఆంజనేయులు, కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ముందు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా

**ప్రజాపాలన ముసుగులో నియంత పాలన చేస్తున్న రేవంత్ సర్కార్.**




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13 శాసనసభ న్యూస్ ప్రతినిధి** మాజీ మంత్రి హరీష్ రావు,బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులను అక్రమంగా అరెస్ట్ నిరసన కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ముందు బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ అక్రమ అరెస్టులు, నిర్బంధాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని,మీరెంత అణిచివేయాలని చూసినా ఉప్పెనలా లేస్తాం.. మీ దుర్మార్గాలను, మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం అని కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్ఠాన్ని హెచ్చరించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పార్టీ యువజన అధ్యక్షులు జెర్కొని రాజు,పార్టీ విద్యార్థి విభాగం బి ఆర్ ఎస్ వి నిట్టు బి ఆర్ ఎస్ వి రాష్ట సంయుక్త కార్యదర్శి పి. రాజ్ కుమార్,పార్టీ నాయకులు మండల్ పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హరీష్ రావు ఇతర ఎమ్మెల్యే అరెస్టు నేపథ్యంలో ఇబ్రహీంపట్నం పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. వారుకొద్దిసేపు పోలీస్ స్టేషన్ ముందు బైటాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి,వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ యువజన అధ్యక్షులు ముత్యాల వినోద్, యువ నాయకులు, సుప్పరి కరుణాకర్,యాచారం సురేష్,జలేంధర్ నాయక్,చెనమోని శివ ప్రసాద్ ముదిరాజ్,బొద్రంమోని శ్రవణ్ ముదిరాజ్, కొంద్రు రవి, సిహెచ్.నర్సింహ్మ, రమేష్,శ్రవణ్,భారత్, రమేష్,దేరంగుల భాను,మంద కిరణ్,దయ చారీ,విజయ్, హరీష్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర స్వామిని ప్రార్థించడం వల్ల సకల ఆటంకాలు వైదొలగి సకల కార్యసిద్ధి సిద్ధించి ఆనందమయ జీవితం ప్రాప్తించాలి

**-బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**



**దేవరకొండ, సెప్టెంబర్ 13 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** విఘ్నేశ్వర స్వామిని ప్రార్థించడం వల్ల సకల ఆటంకాలు వైదొలగి సకల కార్యసిద్ధి సిద్ధించి ఆనందమయ జీవితం ప్రాప్తించాలని బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ కోరారు.శుక్రవారం దేవరకొండ పట్టణంలోని 18వ వార్డులో వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్య, విజ్ఞానం, వినయ ప్రదాత వినాయకుడు. విఘ్నాలను తొలగించి సకల అభిష్టాలను సిద్ధింపజేసే ఆదిపూజ్యుడు విఘ్నేశ్వరుడు అని ఆయన అన్నారు. ఆ గణేషుని ఆశీస్సులతో ప్రజలు ఎల్లవేళలా సుభిక్షంగా ఉండాలని అందరి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ప్రార్థించన్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో గందూరి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం :కౌశికె ఐలయ్య



**తుర్కయంజాల్, సెప్టెంబర్ 13(శాసన సభ ):** వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కౌశికె ఐలయ్య అన్నారు. పురపాలిక పరిధిలోని కమ్మగూడలో చికిత్స పొందిన నలుగురు లబ్దిదారులకు రూ. 1.75లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఐలయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే సదావకాశం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా దక్కిందన్నారు. సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చెసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రావు, వెంకటేష్ యాదవ్, గౌని రాము గౌడ్, సురేష్, మహేష్, వార్డు ఆఫీసర్ గంగాధర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండమల్లెపల్లి (తిరుమల నగర్ )గణేష్ నవరాత్రుల ఉత్సవాలు(



కొండమల్లెపల్లి, శాసనసభ న్యూస్ సెప్టెంబర్ 13 కొండమల్లేపల్లి తిరుమల నగర్ కమిటీ సభ్యులు గురువారం రాత్రి నిర్వహించిన అల్లే నరసింహ్మ సింగర్ కళాకారుల బృందంచే సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా దేవరకొండ డిఎస్పీ, కొండమల్లేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రామ్మూర్తి , తిరుమల నగర్ గణనాథుని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించుకోవడం జరిగింది. తిరుమల్ నగర్ కమిటీ మెంబర్స్ డిఎస్పీ,ఎస్ ఐ లను సన్మానించడం జరిగింది. తదుపరి గణనాథుని నిమర్జనం శాంతియజేత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని కమిటీ మెంబర్స్ కుతెలియజేయడం జరిగింది.

